విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 04, డిసెంబర్ 2022

ఫ్యామిలీ ఫిజిషియన్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : వైయస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి మల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం ఫ్యామిలీ ఫీజీసియన్ ప్రోగ్రాం లో భాగంగా ఉంతకల్లు గ్రామంలో వైద్యాధికారి మల్లేశ్వరి బిపి, సుగర్, గర్భవతులు, బాలింతలు, గుండే సమస్యలు ,పక్షవాతం పేషంట్స్ లకు రక్త పరీక్షలు చేసి వైద్యం చేయడం జరిగింది. అలాగే మంచానికి పరిమితమయిన పక్షవాతం రోగులకు ఇంటి వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరీక్షలు చేసి వైద్యం అందించడం జరిగింది. వ ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి అఖిల, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించడానికి వెళ్తే అరెస్టులా

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అపదలోఉన్నవిద్యార్థులను పరామర్శించడానికి వెళ్తే అరెస్టులుచేసి విద్యార్థి నాయకుల పై పిడుగులతో దాడి చేస్తారా? విద్యార్థులపై చేయిచేసుకొన్న సీఐ శివరాముడును సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుల్లాయి స్వామి పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ యాజన్సీను రద్దు చేయాలిరద్దుచేసి ఫుడ్ పాయిజన్ కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగనమల కేజీబీవీలో ఫుడ్ పాయిజన్ అయి అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించడానికి వెళ్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. విద్యార్థులను పరామర్శించడానికి వెళ్తున్నన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల పైన దాడి చేసిన సీఐ శివరాముడును సస్పెండ్ చేసేంతవరకు రేపటినుండి దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు వంశీ, ఆనంద్, సిద్దు, సాయి, హుస్సేన్, యశ్వంత్ తదితరుల పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-విడపనకల్లు: పాల్తూరు గ్రామ పంచాయతీ ఇందిరా నగర్ దాసరి కాలనీలో రోడ్లు పై మురికి నీరు నిల్వ ఉండటంతో శనివారం పాల్తూరు పంచాయతీ సర్పంచ్ బ్యాలారాణి, రాజశేఖర్, కార్యదర్శి స్పందించి దోమల నివారణకు డిడిటి, బ్లీచింగ్, ఎబెట్ మందులు పారిశుద్ధ్య కార్మికుల ద్వారా పనులు చేయించారు.

ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఇల్లు నిర్మాణానికి రూ. 1.80 లక్షల రూపాయల మాత్రమే ఇస్తుందని, ప్రస్తుతం పెరిగిన ధరలు వల్ల పేద ప్రజల ఇల్లు నిర్మాణం భారంగా మారిందని, ప్రభుత్వం వెంటనే ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయాలని సిపిఐ పార్టీ ఉరవకొండ తాలూకా కార్యదర్శి మల్లికార్జున అన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పట్టణ పరిధిలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చెప్పనా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సిపిఐ పార్టీ తాలూకా సహాయ కార్యదర్శి వన్నూరు సాహెబ్, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, పార్టీ నాయకులు రజాక్ షేక్, మహిళా సంఘం నాయకురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

కంకర వేసి రహదారి నిర్మాణం మరిచి

విశాలాంధ్ర-విడపనకలు: మండల పరిధిలోని కరకముక్కల నుండి పాల్తూరు గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల బిటి రహదారి కాంట్రాక్టు కంకర వేసి అలాగే వదిలేసి వెళ్లారు. దీనితో నిత్యం పాల్తూరు గ్రామం నుంచి విడపనకల్లు మండల కేంద్రానికి వాహన దారులు అష్టకష్టాలు పడుతు ప్రయాణం చేస్తుంటారని గ్రామ ప్రజలు, నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు చన్నరాయుడు పేర్కొంటున్నారు.

శనివారం బిటి రహదారి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం జరిగేలా అధికారులు చూడాలని కోరారు.

ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : డిసెంబర్ 7,8 తేదీలల్లో ఒంగోలులో జరుగు ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని శనివారం బిటి పక్కీరప్ప భవన్ సీపీఐ పార్టి కార్యలయంలో మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 7 న ఒంగోలులో ప్రదర్శన,భహిరంగ సభతో ప్రారంభం అవుతాయన్నారు. ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,గుంతకల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కొండయ్య,నరసయ్య,చిన్నా,నాగరాజు,శ్రీనివాసులు,రవి,వాసు,కీర్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లాలోని జాతీయ రహదారి-44 పై రోడ్డు ప్రమాదాల నియంత్రణకై జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో కార్యాచరణకు దిగారు. శనివారం జిల్లా సరిహద్దు ప్రాంతమైన గుత్తి మండలం ఊబిచెర్ల నుండీ రాప్తాడు వరకు సుమారు 70 కిలోమీటర్ల పరిధిలోని జాతీయ రహదారి-44 పై రోడ్డు ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్స్ ను ఎస్పీ పరిశీలించారు. గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, ఆయా సి.ఐ లు, ఎస్సైలు, వెళ్లారు.

వసతి గృహాల్లో సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై వసతి నిద్ర పేరుతో పోరాటం చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఈనెల 3నుంచి 10 వరకు వసతి నిద్ర కార్యక్రమానికి శ్రీకరం చుట్టమన్నారు. ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు ప్రకాష్, ఉపాధ్యక్షులు మహమ్మద్, సాయికుమార్, సహాయ కార్యదర్శి బాలాజీ, నవీన్, నాని జయంత్, శివమూర్తి, జాకీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తాం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం వసతి గృహంలో అల్పాహారం వికటించి విధ్యార్థులకు వాంతులు ,విరోచనాలతో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఘటన విషయం తెలిసుకున్న వెంటనే హుటాహుటిన అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్ చేరుకుని అక్కడ చికిత్స పొందుతున్న విధ్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై వైద్యులను అడిగి

తెలుసుకున్నారు.విద్యార్థులుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అధైర్యపడకండి మీకు అన్ని విధాలుగా అండగా వుంటామని విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యాన్నిచ్చారు.

ఎస్కేయూ ఫిజికల్ డైరెక్టర్‌గా సి.వెంకటేశులు

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం జిల్లా ఎస్కేయూ క్యాంపస్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సి. వెంకటేశు లకు అరుదైన అవకాశం దక్కింది. ఈనెల 14 నుండి 17 వరకు థాయిలాండ్ దేశంలో జరిగే ఏషియన్ ఉమెన్స్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఇండియన్ ఉమెన్ సాఫ్ట్బాల్ టీంకు కోచ్ గా నియమించినట్లు సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ ఎల్.ఆర్. మౌర్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశులు ఎస్కేయూ వీసీ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డిని కలిసి ఈ విషయాన్ని వివరించారు. వీసీ మాట్లాడుతూ సాఫ్ట్బాల్ క్రీడ అభివృద్ధి కోసం వెంకటేశులు చేస్తున్న కృషి అభినందనీయమని, ఏపీలో ఆంధ్రప్రదేశ్ లో సాఫ్ట్బాల్ క్రీడను మొదటిస్థానంలో ఉంచారన్నారు. జాతీయ స్థాయిలో సీనియర్, జూని యర్ సబ్ జూనియర్ టోర్నమెంట్లలో ఏపీ బాల,బాలికల జట్లు ప్రథమ స్థానం సాధించడానికి చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా ఎస్కేయూ రిజిస్ట్రార్ ఎంవీ లక్ష్మయ్య, రెక్టార్ ఎ. మల్లికార్జునరెడ్డి ఎస్కేయూ క్యాంపస్ హెచ్ఎం వసుధారాణి, వెంకటేసులును అభినందించారు.

మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-రాప్తాడు: నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో సొంత ఇల్లులేనివారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేశామని, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించామని హౌసింగ్ ఏఈ దేవరకొండ రామమూర్తి తెలిపారు. ప్రతి శనివారం జగనన్న కాలనీల పర్య టనలో భాగంగా మరూరు, ఎం.బండమీదపల్లి, గాండ్లపర్తి గ్రామాల్లో శనివారం ఎంపీడీఓ సాల్మన్, విద్యుత్ ఏఈ రమాదేవి, సర్పంచులు ప్రభావతి, ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శులు వరలక్ష్మి, అరుణ్ కుమార్, విజయ్ లతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కళ్యాణ్, ఫిరోజ్, తనోజ్, పాల్గొన్నారు.

ఐకమత్యంతో మన హక్కులను సాధించుకుందాం

విశాలాంధ్ర-శెట్టూరు: వాల్మీకులు అన్ని రంగాల్లో ఐకమత్యంతోనే పోరాడి మన హక్కుల సాధించుకోవాలని వాల్మీకి మండల నాయకులు బోయ వీరాంజనేయులు,బోయ తిప్పేస్వామి వైట్ కిష్టప్ప పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం నూతనంగా నిర్మించిన వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ వాల్మీకి ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, ఎమ్మెస్ హనుమంత రాయుడు, టి ఆర్ తిప్పేస్వామి, చటాకుల రామాంజనేయులు, సర్వే చంద్ర, రంగనాథ్, ఓబులయ్య, రాము, మల్లికార్జున, వన్నూరు స్వామి, ఆదిశేషు, నగేష్, నాగరాజ, తెప్పయ్య, నాగరాజు, జయ రాములు కరెంట్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గొడిసెలపల్లి గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం కూడ్లురు మరియు గోడిసెలపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులు కూడా ఇళ్ల పట్టాలు అందిస్తామని, ఈ విషయంలో ఎటువంటి రాజిలేదన్నారు. 148 నూతన ఇళ్ల పంపిణీ చేయడం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి అద్భుత నాయకత్వంకు నిదర్శనమన్నారు. జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అనిత బసవరాజు, వైస్సార్సీపీ నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, పంచాయతి కార్యదర్శి. బి. రాజు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ర్యాంకు సాధించిన వైద్య విద్యార్థి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆల్ ఇండియా ఎయిమ్స్ సంస్థ నిర్వహించిన ఇనిస్ట్యూట్ నేషనల్ ఇంపార్టెన్స్ కామన్స్ ఎంట్రెన్స్ టెస్ట్ లో పల్మోనాలజిస్ట్ (శ్వాసకోస వైద్యుడు) లో ఉరవకొండ పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ జి. గోవిందు కుమారుడు జి. రామకృష్ణ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ సూపర్ స్పెషాలిటీ ర్యాంకును సాధించారు. పీడియాట్రిక్స్ లో ఎండిగా పనిచేస్తున్న ఆయన నవంబర్ 6న రాజస్థాన్లోనే జో దుపూర్ లో నిర్వహించిన ఇనిస్ట్యూట్ నేషనల్ ఇంపార్టెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో ర్యాంకు సాధించారు. పల్మోనాలజిస్టులో సూపర్ స్పెషలిస్ట్ ర్యాంకు రావడం పట్ల రామకృష్ణను పలువురు అభినందించారు.

కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర -శింగనమల: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల విద్యాలయంలో శుక్రవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో ఫుడ్ పాయిజన్ తో82 మంది విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో రాత్రి 7 గంటల నుండిస్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చేరారు. విద్యార్థుల కథనం మేరకు మజ్జిగ తాగడం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వచ్చిందని ఆవేదన చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న కలెక్టర్ నాగలక్ష్మి, సమగ్ర శిక్షణ అభినయ్ పిఓ విద్యాసాగర్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, డీఎస్పీలు శనివారం కేజీబీవీని సందర్శించి అక్కడున్న విద్యార్థినులను విచారించి ఆహార పదార్థాలను పరిశీలించారు. అక్కడున్న ఆహార పదార్థాలను ఫుడ్ కమిషన్ అధికారి తస్లిం శాంపుల్స్ తీసుకొని పరిశీలనకు పంపారు. ల్యాబ్ రిపోర్టు వచ్చిన తర్వాత చదువుకొని తదుపరి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ శ్రీలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ రోషన్, తరిమెల మెడికల్ ఆఫీసర్ ఫిర్దోస్ బేగం, సీఐ అస్సరాద్ భాష, పోలీస్ సిబ్బంది తపాల్గొన్నారు.

జిబిసి 15వ కిలోమీటర్ కాలువ వద్ద గండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలోని కరకముక్కల పెద్ద వంక వద్ద శనివారం గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కు గండి పడింది. దీంతో సంబంధించిన జిబీసీ కాలువ వద్ద సాగునీరు, తాగునీరు వృధాగా వంకలోకి పోతున్నాయని గమనించి జిబిసి అధికారులు జిబిసి రెగ్యులేటర్ వద్ద నీటిని బంద్ చేయించారు. దీనితో జిబిసికాలువ అన్నిటికి సరఫరా ఆగిపోయింది. దీంతో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ వెంబడి సుమారు 12 వేల మిరప, పత్తి, వరి పంటలు సాగులో ఉన్నాయని జిబిసి అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేసి తరువాత నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జి బి సి అధికారులు తెలిపారు.

పేదలకు తోడుగా దండు శీను

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ కిచెందిన నిరుపేద కుటుంబం అయినగజ్జన్న గారి కమ్మక్క కీర్తిశేషులు గజ్జన్న గారి నారాయణ కూతురు నిర్మల వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి పేద కుటుంబాన్ని ఆదుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం, వారి వైవాహిక జీవితం నిండు నూరేళ్ల ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, యం.ఆదినారాయణ, బండి పరుశు రాం, కాయల సురేష్ యాదవ్, రంగస్వామి, దేరంగుల శంకరయ్య, శ్రీరాములు, ముంతాగంగారాజు, అకులేడు పవన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన ప్రభుత్వం

విశాలాంధ్ర - రాప్తాడు: అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి ఓటు వేయించుకొని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడేళ్లలో అన్ని విధాలా నట్టేట ముంచిందని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ మన రాప్తాడుకు అనే నినాదంతో రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలో శనివారం ఇంటింటికీ తిరిగి ప్రజలను పలకరించి వైసీపీ ప్రజలను మోసం చేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గంగలకుంట గ్రామంలో ఏది మొదలుపెట్టినా విజయం టీడీపీదేనని, వైసీపీ ప్రభుత్వం మూడున్నరేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమే అని చంద్రబాబు సీఎం అవుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, కురుబ సాధికారత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగలకుంట కిష్ట, సర్పంచులు సాకే తిరుపాలు, ఉజ్జినప్ప, నరేష్, మిడతల శీనయ్య, నాయకులు వెంకటరాముడు, హంపాపురం నాగరాజు, ధనలక్ష్మి, గేట్ సత్తి, గోనిపట్ల శీనా, రాజలింగం, రామకృష్ణ, లింగమయ్య, సాకే నరేంద్ర, పసుపుల బాబయ్య, కరే మురళీ, జూటూరు రామకృష్ణ, దండు కేశవ, గవ్వల మహేష్, రమినేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



గ్రోమోర్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: రైతులు గ్రోమోర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మన గ్రోమోర్ ఉపాధ్యక్షులు అరుణ్ లెస్లీ జార్జ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం లో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అరుణ్ లేస్లీ జార్జ్ హాజరై వారు మాట్లాడుతూ పంటలు శాస్త్రీయ సలహా ప్రాముఖ్యతను రైతులకు క్షుణ్ణంగా వివరించి శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయాన్ని కొనసాగిస్తే లాభదాయకంగా ఉంటుందని, మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతుల దగ్గరికి సిబ్బందిని వ్యవసాయ తోటల్లోకి పంపిస్తున్నామని, వారి సలహాలు సూచనలు రైతులు తీసుకొని సాంకేతిక సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గ్రోమోర్ శాస్త్రవేత్త డాక్టర్ చక్రధర్, కోఆర్డినేటర్ డాక్టర్ చినరాయుడు, గ్రోమోర్ జోనల్ మేనేజర్ రఘువీరారెడ్డి, స్థానిక గ్రోమోర్ మేనేజర్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ మహాసభ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: 7వ తేదీన విజయవాడలోనే ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే బీసీ మహాసభకు సంబంధించిన పోస్టర్లను శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పట్టణ కన్వీనర్ ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత బీసీ కులాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాళ్ళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య మాజీ ఎంపీపీ ఎర్రి స్వామి, గోవిందు, వైసిపి నాయకులు బసవరాజు, వన్నప్ప బ్యాళ్ల ప్రసాద్, ఆంజనేయులు, అంజి, భీమన్న పాల్గొన్నారు.

రథం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం దేవస్థానం రథం నిర్మాణానికి భక్తులు నుంచి ఇప్పటివరకు రూ.76.51 లక్షల రూపాయలు విరాళంగా అందినట్లు ఆలయ ఈవో విజయ్ కుమార్ తెలిపారు. రథం యొక్క నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభా ప్రాంగణం నిర్మాణదాతకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో సభ ప్రాంగణాన్ని నిర్మించడానికి పది లక్షల రూపాయలు విరాళం అందజేసిన దాత పి సమీర్ కుమార్ ను కళాశాలలో ఘనంగా సన్మానించారు. వారి తండ్రి పెనకలపాటీ ఆంజనేయులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నిర్మించిన ప్రాంగణాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమతా మాట్లాడుతూ సమీర్ కుమార్ కృషి పట్టుదల చూసి విద్యార్థులందరూ నేర్చుకోవాలని సూచించడం జరిగింది. సమీర్ కుమార్ మాట్లాడుతూ చదివిన స్కూలుకి కాలేజీకి తమ ప్రాంతానికి మన నుంచి ఎంతో కొంత సహాయం చేయాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలైన సమీర్ కుమార్ తో పాటు వారి బంధువులు కుటుంబ సభ్యులు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

బీసీ మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- రాయదుర్గం: ఈనెల జరగబోయే బిసి మహాసభలు విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే బీసీ మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి నియోజకవర్గ బిసి కుల సంఘాలు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సంబంధించిన పోస్టర్ల కాపు రామచంద్రారెడ్డి శనివారం రాయదుర్గం పట్టణం విశ్రాంతి గృహము నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత బీసీ కులాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాళ్ళ ఆర్థిక అభివృద్ధికి కృషి. చేశారన్నారు. గతంలో

చంద్రబాబునాయుడు బీసీ వర్గాలను అణచివేయడంలో చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. ప్రతి వర్గాలు ఎంపీటీసీ జడ్పిటిసి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీసీ కులాలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు తరలి రావాలని కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర రెడ్డి, డిష్ గోవిందు, సీనా, మాధవరెడ్డి, కౌన్సిలర్లు మంజునాథ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆలయ భూమి బహిరంగ వేలం వేయాలి

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలోని బసమేశ్వర, రామేశ్వర ఆలయ భూమి బహిరంగ వేలం వేయాలి, అలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆలయ భూమి బహిరంగ వేలం వేసి బకాయిలు చెల్లించాలి, అయితే ఆలయ అర్చకులు ఈ భూములను తిరిగి ఎకరా రూ.35వేలు చొప్పున కౌలుకు ఇచ్చుకొని తద్వారా హెచ్చు లబ్ధి పొందుతున్నారని దేవస్థాన కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా భూమి వేలం పాట కౌలు మొత్తాలు అర్చకులు చెల్లింపు చేయకుండా బకాయిలు భారీ ఎత్తున పేరుకుపోయాయన్నారు. బకాయి చెల్లింపుల విషయంలో అటు అధికారులు, ఇటు సిబ్బంది దృష్టి పెట్టడం లేదు. దేవస్థాన కమిటీ వారు అక్టోబర్ నెలలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారన్నారు. ఐదుమంది కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో అర్చకుల నుంచి తక్షణం బకాయి వసూళ్లు చేయాలన్నారు. భూములను బహిరంగ మార్కెట్లో కౌలు వేలం పాటలు నిర్వహించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ను ఆలయ ఈఓ రమేష్ బాబు దృష్టికి పలుమార్లు కమిటీ సభ్యులు తీసుకెళ్లారన్నారు. ఆలయ పూజారులు భూములు తమకే కేటాయించారు. వారు జీవో తెచ్చుకోవడం జరిగిందని ఈఓ తెలిపారు. దేవాదాయ శాఖ ధర్మదాయ శాఖ కమిషనర్ వారు గతంలో ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో 9 నవంబర్ 20లో సర్క్యులర్ తమకు

అనుకూలంగా తెచ్చుకున్నారన్నారు. బకాయిలు చెల్లించకపోయిన సబ్ లీజుకు ఇచ్చిన వారికే కేటాయించాలని, ఆ సర్క్యులర్లో ఎక్కడా పేర్కొనలేదన్నారు. ఇటీవల ధార్మిక పరిషత్తును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేవస్థానానికి చెందిన స్థలాలు, భూముల విషయాల్లో లీజు నిర్ధారణ కొనసాగింపు, రద్దు అధికారాలను ప్రభుత్వం ధార్మిక పరిషత్తుకు అప్పగించారు. ధార్మిక పరిషత్ చైర్మన్ దేవదాయ శాఖ కమిటీ సభ్యులు, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సహా దేవదాయ కమిషనర్ సభ్యులుగా ఉంటారు. దీంతో అర్చకులకు ఇచ్చిన సర్క్యులర్ విషయంలో హక్కులు ఉండవని, సంపూర్ణ అధికారాలు భూముల లీజు మొత్తం పెంచాలి, అలాగే బహిరంగ వేలం పద్ధతిలో దక్కించుకోవాలి, బకాయి ఉన్న లీజు మొత్తాలను తక్షణం చెల్లించకపోవడంతో వారికి వేలం పాటలో పాల్గొనే అర్హత లేదని కమిటీ పేర్కొంది. ఆలయ ఆదాయానికి అర్చకులే గండి కొడుతున్నారని, తక్షణం బహిరంగ వేలం పాట నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపించారు.

వివాహానికి హాజరైన జేసీ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రం చౌడేశ్వరి ఫంక్షన్ హాల్ లో మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర శ్రీనివాసులు కుమార్తె వివాహానికి జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. వధూవరులైన తాండ్ర మౌనిక, పల్లా మహేంద్ర లను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. అనంతరం స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా ఉండాలని ,నేను మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎవ్వరూ అధైర్య పడవద్దని రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ప్రభాకర్ రెడ్డి వెంట తాండ్ర విక్రం, తాండ్ర సిద్ధార్థ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు, కులశేఖర్ నాయుడు, రాజశేఖర్, నాగ ముని రెడ్డి, దడియాల ఆదినారాయణ,చలమారెడ్డి, చరణ్, శ్యాంసుందర్, మెకానిక్ బాబు, యాడికి లక్ష్మణ్ ఉన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 04, డిసెంబర్ 2022

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఆర్, మధు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలో ఎంపికయినట్లు ప్రదానోపాధ్యులు శేషాచలం తెలియజేశారు. ఈ మేరకు ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పామిడిలో జరిగిన యూ-4 వాలీబాల్ బాలుర విభాగం పోటీల్లో దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఆర్ మధు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో అత్యంత ప్రతిభ కనబరచి, పలనాడు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాదానోపాధ్యుడు శేషాచలం, పీడీ రంగస్వామి, గ్రామస్థులు ఆ విద్యార్థిని అభినంధించారు.

నిరుపేదలకు పట్టాలు ఇవ్వండి

విశాలాంధ్ర-లేపాక్షి: కూలి నాలి చేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప డిమాండ్ చేశారు. శనివారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ నగర్ కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు ఇల్లు లేని నిరుపేదలు సిపిఐ నాయకులు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం రెవెన్యూ అధికారులతో సిపిఐ నాయకులు కాలనీ వాసులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లేపాక్షి పంచాయతీలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్455-2 లో1.15 సెంట్లు లో 2013లో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం కూలినాలు చేసుకొని దానికి తోడు అప్పులు చేసుకొని మరి గృహాలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. నాయకుడు నారాయణరెడ్డి సహాయక కార్యదర్శిలు గౌతమ్ కుమార్ మంజునాథ్ గంగాధర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

తెదేపా సీనియర్ నాయకుడు మృతికి నివాళి

విశాలాంధ్ర - పెనుకొండ: మండలం పరిధిలోని రాంపురం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ చిన్నాన్న పెద్ద ఈశ్వరప్ప(60) అనారోగ్యంతో బాధపడుతు శనివారం ఉదయం చనిపోయారు. ఆయన భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమెతోపాటుగా ,మాజీ జడ్పీటీసీ, సర్పంచ్ శ్రీనివాసులు, సీపీఐ శ్రీరాములు, ఎస్ ఆర్ నాగరాజు రెడ్డి, వైస్ సర్పంచ్ హనుమంతు, బాలకృష్ణ చౌదరి , ముత్యాల నాయక్,రాంపురం అంజి, పాల్గొన్నారు.

బీసీ మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-లేపాక్షి: వెనకబడిన కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్న బీసీ మహాసభను విజయవంతం చేయాలని లేపాక్షి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం లేపాక్షి లోని ఒక ప్రైవేట్ హాల్లో మహాసభల పోస్టర్లను ఆయన విడుదల చేశార ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రభాకర్ . శంకరప్ప బషీర్ బాలు మూర్తి నిసర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - అగళి : పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ దృష్టికి జడ్పిటిసి ఉమేష్ మండల సమస్యలను తీసుకెళ్లారు. పి బ్యాడిగెర గ్రామ సమీపంలో శనివారం నిర్వహించిన కలర్ గ్రానైట్ క్వారీ మంజూరుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం వచ్చిన సబ్ కలెక్టర్ కార్తీక్ ను స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో జడ్పిటిసి కలిశారు. మండల వ్యాప్తంగా గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండం లోని రామాపురం, ఇరిగేపల్లి మదూడీ గ్రామాలకు వెళ్లే రోడ్డులో కల్వర్టు తెగిపోయి ప్రజలు రాకపోకలు పూర్తికి స్తంభింప పోయాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ ఈ విషయా లను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జిలాని తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాలలో అంతులేని అవినీతి

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్ విద్యార్థుల నుండి యూనిఫార్మ్ మరియు ఐడి కార్డులు సంబంధించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడం జరిగింది. కానీ అవి నాణ్యత లేక పోవడం మరియు అందులో కమిషన్లు ఆశించడం జరిగింది.కళాశాల మెయింటెనెన్స్ కు సంబంధించి సీసీ కెమెరాలు అయితేనేమి, త్రాగునీరు సంబంధించి, పవర్ సప్లై మరియు పాత పేపర్ల అమ్మకం ఇలా ఎన్నో అడ్డదారిన కళాశాల సొమ్మును దుర్వినియోగం చేయడం జరిగింది. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి విన్నవించడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షుడు పార్థసారథి, బోయ హరికృష్ణ , హరీష్, ,సాయికిరణ్, షబ్బీర్ భాష, నరేష్ , రాణా ప్రతాప్, సానిపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

ఓటర్ నమోదును పరిశీలించిన తాహశీల్దార్

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వము శనివారం,ఆదివారము ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినందున శనివారం ఆర్లోచర్ల పోలింగ్ స్టేషన్ నెంబర్ 14ను తాహసిల్దార్ అనంత చారి మరియు ఇతర అధికారులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు ఓటరు నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా ధ్రువీకరణ పత్రంతో వయస్సు నిర్ధారణ పత్రంతో ఓటరు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పోలీస్ మహిళ ఉద్యోగి కల్పన, వెల్ఫేర్ అసిస్టెంట్ నవ్యశ్రీ పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పుట్టపర్తి డీఎస్పి యశ్వంత్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో అస్కికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక చెరువును పరిశీలించి అనంతరం మండల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, కాలువలలో పంట పొలాల్లో కంచెకు కరెంటు కరెంటు వదలడం చట్టారీత్యా నేరమని, అడవి జంతువుల కోసం కరెంటు వదిలి ప్రమాదాలు జరిగితే వారిపై నాన్బెలబుల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డీఎస్పీ వెంట ఎస్సై నరసింహుడు, ఏఎస్ఐ రమణ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల బత్తలపల్లి లో జరిగిన జిల్లా కబడ్డీ జట్టులో పోటీపడి అనంతపురం జట్టుకు రాష్ట్రస్థాయిలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలంలోని గొట్లూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రఘునాథరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ అండర్-17 స్కూల్ గేమ్స్ లో ప్రభాస్, అండర్-14 స్కూల్ గేమ్స్ లో పవన్ లు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ పోటీలు అండర్ 17 విజయనగరంలోనూ, అండర్ 14 చిత్తూరు జిల్లాలలో జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం తో పాటు పిడి రఘునాథరావు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు

నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు లోనే మార్కెట్ యార్డ్ నందు ఆదివారం ఉదయం 10 గంటలకు నల్లమాడ మార్కెట్ యార్డ్ చైర్మన్గా శ్రీనివాస్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందడంతో ప్రమాణస్వీకారం చేయనున్నారని, ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. చైర్మన్ తో పాటు వైస్ చైట్ చైర్మన్ డైరెక్టర్లు చేత మార్కెట్ యాడ్ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయిస్తారన్నారు. కావున మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీసీలపై కపట ప్రేమ చూపుతున్న వైసీపీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయములో శనివారం జరిగన పాత్రికేయుల సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి మాట్లాడుతూ బిసిలను వంచించిన పార్టీ వైఎస్ఆర్ పార్టీ అని, 1983వ సంవత్సములో తెలుగుదేశం పార్టీ అధికారము వచ్చిన తరువాత బిసిలకు రిజర్వేషన్ తీసుకువచ్చి అగ్రపీటం వేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేసారు. అంతేకాకుండా గతములో ఎంతోమంది నాయకులకు ఉన్నతమైన పదవులు ఇచ్చిన ఘనత కూడా తెలుగుదేశానికే చెందుతుందని తెలిపారు. ఈ నెల కర్నూల్, విజయవాడలలో బిసి ఘర్జనలు ఏ మొహం పెట్టుకొని పెడుతున్నారని ప్రశ్నించారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు అగ్రకులాలకు తప్ప బిసిలను దగ్గరకు తీసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను పరిశీలన చేస్తే దాడులకు ప్రయత్నిస్తారా ?

అధికార పార్టీని ఇలా వ్యవహరిస్తే ఎలా?

ప్రతిపక్షంగా కమ్యూనిస్టులకు పరిశీలన చేసే బాధ్యత ఉంది

ధాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

ప్రజా సమస్యలపై సిపిఐ ఎప్పుడు పోరాటంచేస్తూనే ఉంటుంది

మౌఖికదాడులు మానుకోండి

ఎమ్మెల్యే తోపుదుర్తి అనుచరులకు సిపిఐ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రజాస్వామ్యం లో ఎవరు ఎక్కడికైనా వెళ్లవచ్చు.. కానీ ప్రస్తుతం గ్రామాలకు వెళ్లాలంటే వైకాపా నేతలు అనుమతులు కావాలని సూచించడం స్వేచ్ఛను హరించేవేయడం అనిసీపీఐ అనంతపురంజిల్లా సహాయకార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున లు పేర్కొన్నారు. తోపుదుర్తిలో సిపిఐ నాయకులపై ధాడికి పాల్పడిన వైకాపా నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, వారి పై నాన్బైలబుల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిపిఐ పార్టీ ఎప్పుడు ఆందోళనలు చేస్తూనే ఉంటుంది. వైకాపా నాయకుల బుడ్డ బెదిరింపులకు బయపడే ప్రశక్తిలేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసులు ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరించడం వైకాపా నాయకులపై కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. జగనన్న కాలనీలో ఇంటి సమస్యలపై సుదీర్ఘకాలంగా ఉన్న వాస్తవిక విషయాలను సిపిఐ పార్టీ ఎండగడుతూ ఉండడంతో గ్రామాలకు రాకూడదు నిబంధనలు తీసుకురావడం. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు. రాప్తాడులో చోటు చేసుకుంటున్న రాజకీయ ఉధృతం ఉధృత వాతావరణం నెలకొంటున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ముందుకు రావాలి కానీ.. అందుకు విరుద్ధంగా దౌర్జన్యాలు, దాడులు చేయడం సరైన విధానం కాదన్నారు.. ప్రభుత్వం శాంతియుతంగా వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఎమ్మెల్యే కృషి కృషి చేయాలని అందుకు సిపిఐ పార్టీ కూడా అండగా నడుస్తుంది పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రజలకు అండగా ఉంటాయని వాటిని వినేందుకు ఎమ్మెల్యేలు ముందుకు రావాలి పరిష్కారం మార్గాలపై చూపాలన్నారు. దాడులపై పోలీస్ శాఖ వారికి మౌనంగా ఉండటం సరైన విధానం కాదన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీల నిర్మాణాలలో జరుగుతున్న పనులను పరిశీలన చేయడానికి సిపిఐ బృందం పర్యటించి తే తప్పా?అని సీపీఐ అనంతపురంజిల్లాసహాయ కార్యదర్శులు నారాయణ స్వామి.మాలికార్జునలు వైసిపి ఎమ్మెల్యే అనుచరులను ప్రశ్నించారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలను పరిశీలన చేయడానికి వివిధ గ్రామాలను పరిశీలించినసమయంలో అక్కడ నిర్మల చేపడుతున్న కొంతమంది మా ఎమ్మెల్యే గృహ నిర్మాలను సంపూర్ణంగా చేపడుతున్నారు. మీరు పరిశీలన చేసిన అవసరం లేదని చెప్పడంతో ఎమ్మెల్యే సొంత గ్రామం తోపుదుర్తి గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మాణం చేపడుతున్న గృహాలను పరిశీలన చేస్తుంటే రాప్తాడు నియోజకవర్గం సిపిఐ నాయకులను ఎమ్మెల్యే అనుచరులు మౌఖిక దాడుల్లో అక్కడినుంచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేయడం శోచనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లో నారాయణస్వామి మల్లికార్జున లు పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీలో అత్యంత వేగంగా సాగాలని అధికారులు ఆదేశిస్తున్నందున ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 గృహ నిర్మాణానికి ఏ మాత్రం సరిపోవడం లేదని గృహ నిర్మాణ లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని లక్ష్యంతో సిపిఐ పార్టీ అనంతపురం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం లో పలు కాలనీలను పరిశీలన చేశామన్నారు అయితే ఎమ్మెల్యే అనుచరులు ఇలా వ్యవహరించడం ఏమాత్రం తహేతుకం కాదన్నారు ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కి లబ్ధిదారులకు ఇబ్బందులు తెలుసుకోకూడదని అధికార పార్టీ వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్యంగా తోపుదుర్తిలో ఎమ్మెల్యే అనుచరులు సిపిఐ నాయకులు విందాం దాడులకు పాల్పడడం మంచి పద్ధతి కాదని వారు ఖండించారు.

నిరుద్యోగుల ద్రోహి సీఎం

విశాలాంధ్ర-కదిరి:రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలన చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గాలివీడు ఉపేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కదిరి పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి నిరుద్యోగుల గోడు పట్టించుకోని వాళ్ల చదివిన విద్యార్హతను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్మూలించి ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ అవకాసం కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షాన విద్యార్థి, నిరుద్యోగులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల పార్టీలు అన్నిటిని చైతన్యవంతం చేసి మీ యొక్క క్యాంపస్ ముట్టడించడానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు టిప్పు, సహాయ కార్యదర్శి జన, కార్యకర్తలు పండు, గణేష్, రాజేష్ నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పురావస్తు చొరవతో ప్రత్యేక దర్శనం

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దేవాలయంలోని దుర్గా వీరభద్రేశ్వర స్వాముల దర్శనం పురావస్తు శాఖ చొరవతో ప్రత్యేక దర్శనం జరగనుంది. దేవాలయానికి తూర్పు భాగంలో ఉన్న గోపురానికి అనుసంధానంగా దివ్యాంగులు వృద్ధులు తదితరులకు పురావస్తు శాఖ నిధులతో ప్రత్యేక ర్యాంపును ఏర్పాటు చేయడం జరుగుతూ ఉంది ఈ పనులు కొద్ది రోజుల్లోనే పూర్తవుతాయని ఆ శాఖ అధికారులు తెలిపారు.

ఓటు హక్కు మన చేతిలో వజ్రాయుధం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఓటు హక్కు మన చేతిలో వజ్రాయుధం లాంటిదని ఆర్డీవో తిప్పేనాయక్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ భవనంలో ధర్మవరం అర్బన్, రూరల్ పరిధిలోగల 153 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటు నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో తిప్పే నాయక్ మాట్లాడుతూ ఓటు హక్కుతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ, ఓటు హక్కును తప్పక కలిగి ఉండాలని తెలిపారు. ఓటు హక్కు పై యువతకు చైతన్యం తెచ్చేలా కృషి చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. ఓటు హక్కుతోనే మంచి నాయకులను, సమాజ సేవకులను, మనల్ని పరిపాలించే నాయకులుగా మలుచుకోవడానికి అద్భుత అవకాశం ఉంటుందని తెలిపారు. . ఇంకనూ పెండింగ్ లో ఉన్న 2,450 తొందరలో పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల తాహసిల్దార్ అనిల్ కుమార్, సిబ్బంది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధైర పడకండి అండగా ఉంటాం

విశాలాంధ్ర - హిందూపురం : మున్సిపరిధిలో అధికారంలో ఉన్న కొంతమంది వైసిపి కౌన్సిలర్లు ప్రభుత్వ అధికారుల తీరుపై అసంతృప్తిగా ఉన్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకురాలు, చౌలూరు మధుమతి అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని, అన్ని ప్రాంతాల అభివృద్ధి చేస్తుందని, ఎవరు అధైర్య పడకండి అని కొంతమంది వైసిపి కౌన్సిలర్లకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గత కొన్ని ఏళ్లుగా టిడిపికి కంచుకోటగా ఉన్న 20వ వార్డు, గత మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందినప్పటికీ తమ వార్డులో కనీస అవసరాలు తీర్చుకోలేకపోతున్నానని, అసంతృప్తితో అవార్డు అధికార పార్టీ కౌన్సిలర్ పరశురాం ఇటీవల తన పదవికి రాజీనామా చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజాకు అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకురాలు చౌలూరు మధుమతి శనివారం సాయంత్రం వైసిపి కౌన్సిలర్ పరశురాం స్వగృహాన్ని సందర్శించి, ఆయన యొక్క ఆవేదనను తెలుసుకున్నారు. వైసిపి కౌన్సిలర్ శివ ఆసిఫ్ 38వ వార్డు కౌన్సిలర్ కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి 17 వ వార్డ్ కౌన్సిలర్ సోదరుడు హబీబ్ తదితరులు వైసిపి నాయకురాలు మధుమతితో, అధికారంలో ఉండి కూడా ఏమి చేయలేని నిశ్చయ స్థితిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం రెడ్డి, హిందూపురం ఎంపీపీ గంగరత్నమ్, రామూర్తి, ఓబుల్ రెడ్డి తోపాటు తదితర వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల జరిగిన కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల సాయి యువజన ఉత్సవాలు లో వ్యక్తిత్వ, పోటీలో మొదటి స్థానాన్ని కావ్య, క్లాసికల్ సాంగ్స్ లో ద్వితీయ బహుమతి సాధించిన లహరి, అదేవిధంగా గిటారు నందు తనదైన శైలిలో ఆకట్టుకొని రెండవ బహుమతి పొందిన ప్రణవ్ అనే వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ ఈనెల 13,14, 15వ తేదీలలో రాష్ట్రస్థాయిలో విజయవాడ నందు జరుగు యువజన ఉత్సవాలకు మా విద్యార్థులు ఎంపిక కావడం నిజంగా సంతోషదాయకమని తెలిపారు. సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

అధికారుల తీరుపై మండిపడ్డ మండల సభ్యులు

విశాలాంధ్ర - అగళి : మండల సమస్యలను పరిష్కరించని అధికారులపై సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మండల సర్వే సభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారుల కు సోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికను సభ్యులకు వివరించారు. మండల్ సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాలకు ఎందుకు నిర్వహిస్తున్నారని సభ్యులు అధికారులపై మండిపడ్డారు. మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం మంజూరు చేసిందని, 215 హెక్టార్లకు గాను 270 మంది రైతులకు దాదాపు 29 లక్షల రూపాయలు బ్యాంకులో జమ చేయడం జరిగిందని, జీరో వడ్డీ కూడాఆయా బ్యాంకులకు జమ చేయడం జరిగిందని, రైతులు ఈ సదవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో డ్రిప్పు ఇవ్వడం లేదని డ్రిప్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, ఈ సందర్భంగా సంబంధిత అధికారిపై మండిపడ్డారు. జెడ్పిటిసి సభ్యులు ఉమేష్, ఏపిఎం సురేష్, ఏపీవో శివన్న, వార్డెన్ సికిందర్ బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, ఎంపీటీసీ సభ్యులు మంజుల సతీష్, లింగమ్మ బసవరాజు, నాగరాజు, రంగమ్మ, లక్ష్మమ్మ, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన విగ్రహ స్థాపనం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని మార్కెట్ వీధిలో గల భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో4వ రోజు శనివారం అర్చకులచే విశ్వకేశాన ఆరాధనము, పుణ్యాహవాచనము, అగ్ని ప్రణయం, కుంభారాదనం విగ్రహ స్థాపనం,మహా శాంతి అభిషేకం, మూర్తి హెూమం తదితర కార్యక్రమాలను మంగళ, వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య, ఘనంగా శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప, కమిటీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 25 మంది పురోహితులచే పూజా కార్యక్రమాలను ఘనంగా భక్తాదుల నడుమ నిర్వహించారు. పద్మశాలీల కులదైవంగా పూజింపబడుతూ చేనేత కుటుంబాల కొంగుబంగారమైన శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన రుషింద్రుల వారి దేవాలయంలో ఆలయ శిఖర, గర్భాలయ, ముఖ మండప ,రాజా గోపురముతో సర్వాంగ సుందరముగా కమిటీ ఆధ్వర్యంలో చేయించడం జరిగింది. తదుపరి గ్రామోత్సవము, అగ్ని ప్రణయనం అర్చకులు నిర్వహించరు. ఈ వేడుకలు డిసెంబర్ 4వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ అధ్యక్షులు తెలిపారు. అనంతరం శ్రీ అన్నమయ్య సేవా మండలి వారి ఆధ్వర్యంలో పారాల పుల్లయ్య శిష్య బృందం ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తన గానసుధ అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు సమన్వయ కమిటీ సభ్యులు, సహాయ కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులు, ప్రచార కార్యదర్శులు, డైరెక్టర్లు ,అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌ను పరిరక్షించాలి

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను సంరక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. కదిరి పట్టణంలోని స్థానిక ఏఐఎస్ఎఫ్ ఆఫీసు నందు పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని,సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న ట్రంకు పెట్టెలు,ప్లేట్ లు,బెడ్షీట్ లు,గ్లాసులు,నోట్ బుక్ లు సక్రమంగా ఇవ్వాలని, వార్డెన్లు స్థానికంగా ఉండే విధంగా చూడాలని, ఎక్కువ మంది విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకునేందుకు శిథిలావస్థకు చేరుకున్న వసతి గృహాలను రాష్ట్ర ప్రభుత్వం నాడు - నేడు పథకం ద్వారా హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కాకపోతే ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సేకరించి పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నాకు శ్రీకారం చుకుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర, కదిరి పట్టణ నాయకులు పవన్, హరి, ఆకాష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి రాష్ట్రపతి చేతుల మీదుగా శంకుస్థాపన

విశాలాంధ్ర-బుక్కపట్నం: 342 జాతీయ రహదారికి ఆదివారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన పనులు చేయనున్నారని ఎన్ హెచ్ డివిజన్ అధికారి డి.మధుసూదన్ రావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో చేపడుతున్న శిలాఫలకం పనులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో నేవీ డే వేడుకల లో రాష్ట్రపతి పాల్గొంటారని అనంతరం శ్రీ సత్య సాయి జిల్లాలో చేపట్టే 342 జాతీయ రహదారి పనులకు రాష్ట్రపతి శంకుస్థాపన పనులు చేయునన్నారన్నారు. జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, ఎంపీ గోరంట్ల మాధవ్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు జాతీయ రహదారి అధికారులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

విద్యార్థులకు విద్యను అందించడం శుభదాయకం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేద విద్యార్థులకు విద్యను అందించడం ఎంతో శుభదాయకమని, వారి జీవితాలు బంగారు బాట అవుతాయని అయ్యప్ప స్వామి గురు స్వామి విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం కాయగూరల మార్కెట్ బ్రాహ్మణ వీధిలో గల శ్రీ అయ్యప్ప సేవా కమిటీ ఆధ్వర్యంలో ఉచితకుట్టు, కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు కలవల నాగరాజు ఆధ్వర్యంలో 2003 సంవత్సరములో ప్రారంభించబడి వందలాదిమందికి ఈ శిక్షణ ద్వారా జీవన ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. కలవల శివకుమార్,బండ్లపల్లి ప్రకాష్, మణికంఠ, గురు స్వామి శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు మరింత అభివృద్ధి బాటలో నడవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: దివ్యాంగులు మరింత అభివృద్ధి బాటలో నడవాలని, నేడు అన్ని రంగాలలో ముందంజలో ఉండడం ఎంతో సంతోషించు తగ్గ విషయమని ఏఎస్ఐ రఘురాముడు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఎల్సికేపురంలోని భవిత దివ్యాంగుల పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంకు ఎస్ఐ రఘురాముడు, మున్సిపల్ పాఠశాల హెచ్ఎం నాగప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎంఈఓ సుధాకర్ నాయక్ నేతృత్వంలో జరిగాయి. అనం తరం రఘురాముడు మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో పలకరించాలని, తల్లిదండ్రులు కూడా మంచిగా ప్రేమతో చూసుకుంటూ ఉండాలని తెలిపారు. తఫిజియోథెరపీ భాస్కర్ నాయక్, భవిత స్కూల్ టీచర్లు రమాదేవి, సరస్వతి, స్కూల్ అసిస్టెంట్ శ్రీలత, రామకృష్ణ రమణ దివ్యాంగుల విద్యార్థులు పాల్గొన్నారు.